**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
**తేది : 7 ఫిబ్రవరి, 2019.**

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం,
అమరావతి.

ఈ రోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు ముఖ్యమంత్రి గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాము – జె.ప్రభాకర్

**ఆర్యా!**

**విషయం : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని స్థానికేతర ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా అంతర్రాష్ట్ర బదిలీలు చేయాలని కోరుతూ.....**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన వివిధ డిఎస్‌సిలలో (అన్‌రిజర్వుడు పోస్టుల్లో మొదటి 20%) టాప్ 20 కోటాలో ఎంపిక కాబడిన 645 మంది ఉపాధ్యాయులు స్థానికత ఆధారంగా తమను అంతర్‌రాష్ట్ర బదిలీలు చేయాలని కోరుతున్నారు. దీని ప్రకారం స్పౌజ్, మ్యూచువల్ పోగా తెలంగాణా నుండి ఆంధ్రాకు 445 మంది, ఆంధ్రా నుండి తెలంగాణాకు 200 మంది బదిలీ కోసం వేచిఉన్నారు.

ఉద్యోగులు ఒక రాష్ట్రంలో, వారి తల్లిదండ్రులు వేరొక రాష్ట్రంలో ఉండడం వల్ల ఆరోగ్య కార్డులలో పేర్లు నమోదు కాబడినప్పటికీ వైద్య సదుపాయం అందడం లేదు. వీరిలో అధిక భాగం 2006 నుండి 2012 వరకు డిఎస్‌సిలలో ఎంపికైన వారు కావడంతో వివాహం, పిల్లల స్థానికత గురించిన సమస్యలు వస్తున్నాయి. వారి రాబోయే తరాలు కూడా సొంత రాష్ట్రంలో స్థానికత కోల్పోతారన్న అభద్రతా భావంలో ఉన్నారు. నాలుగేళ్ళ నుండి బదిలీ కొరకు ప్రయత్నాలు చేస్తున్నారు.

కనుక మీరు ఈ అంశాన్ని పరిశీలించి రెండు రాష్ట్రాల స్థానికేతర ఉద్యోగుల్ని వారి స్థానికత ఆధారంగా బదిలీ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి